# రజతోత్సవ సభకు ఆహ్వాన పత్రికలు

గజ్వేల్, ఏప్రిల్ 10: బీఆర్ఎస్ ఆవిర్భవించి 25 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 27న వరంగల్ జిల్లాలో నిర్వహించే రజతోత్సవ సభకు ఆహ్వానించేందుకు ఆహ్వాన పత్రికలను పార్టీ నాయకులు సిద్ధం చేశారు. మర్కూక్ మండలం ఎర్రవల్లి మాజీ సర్పంచ్ భాగ్యబాల్‌రాజు గ్రామానికి చెందిన ప్రతి ఇంటికి ఆహ్వాన పత్రిక అందజేసి బహిరంగ సభకు ఆహ్వానించేందుకు కార్డులు సిద్ధం చేయించారు. రేపటి నుంచి గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి బొట్టుపెట్టి ఆహ్వానపత్రిక అందజేసి బీఆర్ఎస్ బహిరంగ సభకు ఆహ్వానిస్తానని భాగ్యబాల్‌రాజు తెలిపారు. కేసీఆర్ దత్తత గ్రామం ఎర్రవల్లి నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేసేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు.


బీఆర్ఎస్ బహిరంగ సభ ఆహ్వాన పత్రిక

# గ్యాస్ ధర పెంపుపై నిరసన వెల్లువ

చేర్యాల, ఏప్రిల్ 10: వంట గ్యాస్‌పై కేంద్రం రూ.50 పెంచడాన్ని నిరసిస్తూ గురువారం సీపీఐ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన రహదారి పై గ్యాస్ సిలిండర్‌తో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారం చేపట్టినప్పటి నుంచి పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు పెంచి పేద, మధ్య తరగతి, సామాన్య ప్రజలపై మోయలేని భారాన్ని మోపుతున్నదన్నారు.ఎన్నికల సమయాల్లో ధరలు తగ్గిస్తామని చెప్పి అనంతరం ధరలు పెంచి పేదల నడ్డి విరుస్తున్నదని మండిపడ్డారు. పెంచిన గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఈరి భూమయ్య, కుడిక్యాల బాలమోహన్, జంగిలి యాదగిరి, మమత, నర్సింహాచారి, సుదర్శన్, పార్థు, సురేందర్, బాలకృష్ణ, అంజయ్య, సత్తయ్య, కిరణ్, రాకేశ్, స్నేహ, రాజు పాల్గొన్నారు.


చేర్యాలలో ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు

**ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం**

మిరుదొడ్డి అక్బర్‌పేట-భూంపల్లి), ఏప్రిల్ 10 : కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధర పెంచి ప్రజల నడ్డివిరుస్తున్నదని సీపీఎం అక్బర్‌పేట-భూంపల్లి మండల కార్యదర్శి ఎల్లం అన్నారు. అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలో వంట గ్యాస్ ధర పెంపునకు నిరసనగా నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు తోటయ్య, ఎల్లం, శ్రీనివాస్, స్వామి, చంద్రం పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

కొమురవెల్లి, ఏప్రిల్ 10: మండల కేంద్రానికి చెందిన కానుగుల లక్ష్మి అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందగా బాధితురాలికి వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.13,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గురువారం బాధిత కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ నాయకుడు ఏర్పుల మహేశ్ అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సార్ల కిష్టయ్య, గొల్లపల్లి కిష్టయ్య, మల్లన్న ఆలయ మాజీ ధర్మకర్త ముత్యం నర్సింహులుగౌడ్, గొల్లపల్లి ఆంజనేయులు, కనకయ్య పాల్గొన్నారు.

# పోలీసులకు అండగా డిపార్ట్‌మెంట్: సీపీ

సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 10: విధి నిర్వహణలో మృతిచెందిన పోలీస్ కుటుంబాలకు డిపార్ట్‌మెంట్ అండగా ఉంటుందని సిద్దిపేట సీపీ అనురాధ తెలిపారు. గత సంవత్సరం డిసెంబర్‌లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పోలీస్ కానిస్టేబుళ్లు పరంధాములు, వెంకటేశ్ కుటుంబాలకు పోలీస్ డిపార్ట్‌మెంట్ భద్రత నుంచి ఒక్కొక్క కుటుంబానికి వచ్చిన రూ. 16లక్షలు.. మొత్తం రూ.32 లక్షల చెక్కులను వారి కుటుంబ సభ్యులకు గురువారం పోలీస్ కమిషనరేట్‌లో అందజేశారు. అనంతరం వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఏవో యాదమ్మ, సూపరింటెండెంట్ అలీషా, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ కిరణ్, జూనియర్ అసిస్టెంట్ రవి రాజు, సీసీ నితిన్‌రెడ్డి పాల్గొన్నారు.


బాధిత కుటుంబాలకు చెక్కులు అందజేస్తున్న సీపీ అనురాధ

# ప్రభుత్వ దవాఖానపై సర్కారు నిర్లక్ష్యం


మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు


సిద్దిపేట, ఏప్రిల్ 10: బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో సిద్దిపేట సర్కారు దవాఖానను కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దితే కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నేడు రోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ రాష్ట్ర మాజీ నర్సింగ్ కౌన్సిల్ మెంబర్ పాల సాయిరామ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కౌన్సిలర్ సాయన్నగారి సుందర్, నాయకులు మణిదీప్ రెడ్డి, నాగరాజు, కోఆప్షన్ మెంబర్ సయ్యద్ మెయిజ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. నాడు ఆరోగ్యశాఖ మంత్రిగా హరీశ్‌రావు సిద్దిపేట ప్రభుత్వ దవాఖానలో ఆధునిక సౌకర్యాలు కల్పించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించారని గుర్తుచేశారు. కానీ కాంగ్రెస్ పాలనలో పేదలకు కనీస వైద్యం కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సిద్దిపేట ప్రభుత్వ దవాఖానలో 500కు పైగా డెలివరీలు జరిగేవని,ఆ సంఖ్య నేడు 300కి తగ్గిందన్నారు. దవాఖానలో సౌకర్యాలు మెరుగుపర్చకుండా కాంగ్రెస్ నాయకులు గాలికి వదిలేశారని మండిపడ్డారు. ప్రజల ఆరోగ్యం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వీడాలన్నారు. సమావేశంలో నాయకులు రాజు, అహ్మద్ పాల్గొన్నారు.

# నీటిని వృథా చేయొద్దు

గజ్వేల్, ఏప్రిల్ 10: మిషన్ భగీరథ నీటిని వృథా చేయకుండా వాడుకోవాలని కమిషనర్ నర్సయ్య తెలిపారు. గురువారం పట్టణంలోని వార్డుల్లో ఆయన పర్యటించారు. తాగునీటి నల్లాలు, చెత్త సేకరణ, హరితహారంలో చెట్లకు నీళ్లు పట్టడాన్ని పరిశీలించారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని ఆయన సూచించారు. పట్టణంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూస్తున్నామన్నారు. అధికారులకు పట్టణవాసులు సహకరించాలన్నారు.

# నేషనల్ హైవే పనులపై ఎమ్మెల్యే పల్లా ఆగ్రహం

చేర్యాల, ఏప్రిల్ 10 : జనగామ-దుద్దెడ 356(బి) రోడ్డు పనులు నత్తనడకన కొనసాగుతుండటంపై ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి గురువారం పనులు చేస్తున్న ఏజెన్సీతో పాటు సంబంధిత అధికారులపై ఫోన్‌లో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పట్టణంలోని గాంధీ సెంటర్ వద్ద వంతెన పనులు కొన్ని మాసాలుగా నిర్వాహకులు చేస్తుండడంతో ఆప్రదేశంలోని వ్యాపార, వాణిజ్యవర్గాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. బీఆర్ఎస్ నాయకులు సమస్యను ఎమ్మెల్యే పల్లా దృష్టికి తీసుకుపోవడంతో స్పందించిన ఆయన బ్రిడ్జి పనులను సందర్శించి ఆలస్యంపై ఆరా తీశారు. నేషనల్ హైవే అథారిటీ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సకాలంలో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు పనులను మే నెలాఖారు వరకు పూర్తి చేస్తానని అధికారులు హామీ ఇచ్చారని, మరో వారంలో రోడ్డు పనులపై అధికారులతో మాట్లాడడంతో పాటు క్షేత్రస్థాయిలో పనులు పరిశీలిస్తానని తెలిపారు.బ్రిడ్జి నిర్మాణ పనుల వల్ల చేర్యాల నుంచి కడవేర్గు వెళ్లే దారిలో ఉన్న ఇండ్లకు తాగునీరు రావడం లేదని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ నాగేందర్‌కు సూచించారు.అనంతరం పట్టణానికి చెందిన వంశీ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో ఆయన్ను పరామర్శించారు. మండలంలోని నాగపురిలో కొనసాగుతున్న బొడ్రాయి తిరుగు సంవత్సర పూజలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ టౌన్, మండల అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వర్‌రావు, అనంతుల మల్లేశం, మాజీ ఎంపీపీ వుల్లంపల్లి కరుణాకర్, మాజీ సర్పంచ్ బండ మీది సంతోషి కరుణాకర్ పాల్గొన్నారు.


చేర్యాలలో బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ మనుచౌదరి
- మద్దూరు మండలం నర్సాయపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్10:గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ మనుచౌదరి సూచించారు గురువారం మద్దూరు మండలం నర్సాయపల్లిలో గీత వెలుగు గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దళారులకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దన్నారు. కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందన్నారు. ధాన్యాన్ని విక్రయించిన 48గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయనున్నట్లు తెలిపారు. ధాన్యాన్ని వెంట వెంటనే రైస్‌మిల్లులకు పంపించాలన్నారు. అకాల వర్షాలు వస్తే రైతులు ఇబ్బందులు పడుతారని, మండల కేంద్రం నుంచి టార్పాలిన్లు తెచ్చుకోవాలన్నారు. సన్న ధాన్యానికి ప్రభుత్వం బోనస్ ఇస్తున్నదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వడగండ్లకు నష్టపోయిన పంటల నివేదిక అందజేయాలని ఏవో రామకృష్ణను కలెక్టర్ ఆదేశించారు. ఆయన వెంట డీఆర్డీవో జయదేవ్ఆర్యా, ఎంపీడీవో రామ్మోహన్, సీసీ సిద్ధిమల్లయ్య, ఐకేపీ అధికారులు పాల్గొన్నారు.


మద్దూరు: నర్సాయపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్


మిరుదొడ్డి: లింగుపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వెంకటయ్య

**కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**

మిరుదొడ్డి, ఏప్రిల్ 10 : గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. ఉమ్మడి మిరుదొడ్డి అక్బర్‌పేట-భూంపల్లి మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని రైతులు దళారులకు విక్రయించవద్దని సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ దాకయ్య, మాజీ వైస్ ఎంపీపీ పోలీసు రాజులు, మాజీ ఎంపీటీసీ బాల మల్లేశంగౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ సత్యనారాయణ, బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకుడు లింగం, సీసీలు, వీవో లీడర్లు పాల్గొన్నారు.

**సద్వినియోగం చేసుకోవాలి**

గజ్వేల్, ఏప్రిల్ 10: రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని పీఏసీఎస్ చైర్మన్ జేజాల వెంకటేశంగౌడ్ కోరారు. మండలంలోని ధర్మారెడ్డిపల్లిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలోని కొడకండ్లలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కృష్ణగౌడ్, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్

సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 10: సిద్దిపేట కలెక్టరేట్ పక్కన ఉన్న ఈవీఎం గోడౌన్‌ను గురువారం కలెక్టర్ మనుచౌదరి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నెలవారీ పరిశీలనలో భాగంగా గోడౌన్ చుట్టూ కలియ తిరిగారు. ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం చుట్టూ సీసీ కెమెరాల పనితీరు, పోలీస్ అధికారుల బందోబస్తు ఏర్పాటు, రెవెన్యూ అధికారుల పర్యవేక్షణపై ఆయన పలు సూచనలు చేశారు.


ఈవీఎం గోడౌన్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ మనుచౌదరి

# తప్పనిసరిగా మెనూ పాటించాలి

సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 10: సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ ఎస్సీ బాలికల కళాశాల వసతి గృహాన్ని అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ గురువారం సందర్శించారు. హాస్టల్‌లోని స్టోర్ రూమ్, సరుకులు, కూరగాయలను పరిశీలించారు. కూరగాయలు తాజా ఉండాలని, మెనూ తప్పకుండా పాటించాలని ఆమె నిర్వాహకులకు సూచించారు. మిల్లెట్ బిస్కెట్, నెయ్యి కూడా టెండర్ ద్వారా తెప్పించుకోవాలని సూచించారు. విద్యార్థులకు జిమ్ ఏర్పాటు, నీటి సమస్య, లైబ్రరీ పుస్తకాల వంటి పలు సమస్యలను అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా.. వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, హాస్టల్ నిర్వాహకులు పాల్గొన్నారు.


సరుకులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

# కాంగ్రెస్ సర్కారుపై తీవ్ర వ్యతిరేకత


చేర్యాలలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

చేర్యాల, ఏప్రిల్ 10: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 16 నెలల వ్యవధిలోనే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చిందని బీఆర్ఎస్ సీనియర్ నేత అంకుగారి శ్రీధర్‌రెడ్డి, ముస్త్యాల బాల్‌నర్సయ్య అన్నారు. గురువారం పట్టణంలో టౌన్ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. సీఎంతో పాటు మంత్రులు నిత్యం బీఆర్ఎస్ పై బురదజల్లడం తప్పా ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం లేదన్నారు. రైతాంగ సమస్యల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేక రాష్ట్రంలో సాగునీటి సమస్య ఏర్పడిందని, దీంతో పంటలు ఎండిపోతున్నాయన్నారు. తెలంగాణలో ఇప్పటి వరకు బీఆర్ఎస్ సర్కారు చేసిన అభివృద్ధి పనులు తప్పా కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు.ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ బహిరంగ సభకు పట్టణంలోని అన్ని వార్డుల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, అభిమానులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.అనంతరం ఎల్కతుర్తి సభ విజయవంతం, రవాణా సౌకర్యం, వార్డుల వారీగా తరలివచ్చే ప్రజలకు కల్పించాల్సిన వసతులు తదితర అంశాలపై పార్టీ బాధ్యులు చర్చించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు నిమ్మ రాజీవ్‌రెడ్డి, మంగోలు చంటి, మేడిశెట్టి శ్రీధర్, పుర్మ వెంకట్‌రెడ్డి, శివగారి అంజయ్య, బూరగోని తిరుపతిగౌడ్, తాడెం రంజితాకృష్ణమూర్తి, బిరెడ్డి ఇన్నారెడ్డి, ఎండీ ఎక్బాల్, యాట యాదగిరి, పచ్చిమడ్ల సిద్ధిరాములు, మానస, పాక పరశురాములు, ఎర్రోళ్ల రామచంద్రం, ఉట్కూరి అమర్, కాశెట్టి బాగన్న, యాట భిక్షపతి, ఒగ్గు శ్రీశైలం, రాజేందర్, కందుకూరి సిద్ధిలింగం పాల్గొన్నారు.

# కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వాలి

గజ్వేల్, ఏప్రిల్ 10: ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వాలని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండస్వామి డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని కోమటిబండలో ఉపాధి హామీ కూలీల సమస్యలను ఆయన అగిడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి ఎండలు ఎక్కువగా ఉన్నాయని, ఎండల నుంచి ఉపశమనం కలిగేందుకు కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వాలన్నారు. నాలుగు వారాల క్రితం చేసిన పనులకు సంబంధించిన వేతనాలు అందలేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. సకాలంలో వేతనాలు చెల్లించాలని, అర్హులైన వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపజేయాలన్నారు.


కూలీలతో మాట్లాడుతున్న ఎగొండస్వామి

# చేపలు పట్టకుండా అడ్డుకోవడం తగదు

సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 10: అక్బర్‌పేట-భూంపల్లి మండలం ఖాజీపూర్‌లోమత్స్యకారులు 30 ఏండ్లుగా చేపలు పట్టకుండా అడ్డుకుంటున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ముదిరాజ్ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. గురువారం సిద్దిపేట కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ముదిరాజ్ సంఘం నాయకులతో కలిసి ఆయన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఖాజీపూర్‌కు చెందిన కొంతమంది రాజకీయ నాయకులు ప్రభుత్వ చట్టాలను చేతిలోకి తీసుకొని కులవృత్తులను తుంగలోకి తొక్కుతున్నారని మండిపడ్డారు. దీనిపై అధికారులు సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో చలో ఖాజీపూర్ చేపట్టి మత్స్యకారులకు అండగా నిలుస్తామన్నారు. కార్యక్రమంలో పలువురు ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ముదిరాజ్ హక్కుల సాధన సమితి, ముదిరాజ్ సంఘం నాయకులు

# పట్టణాన్ని శుభ్రంగా ఉంచాలి

హుస్నాబాద్‌టౌన్, ఏప్రిల్ 10: పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ టి. మల్లికార్జున్‌గౌడ్ కోరారు. హుస్నాబాద్ పట్టణంలోని 15వ వార్డులో తడి, పొడిచెత్తపై గురువారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా మున్సిపల్ వాహన సిబ్బందికి అందించాలని సూచించారు. మన పట్టణాన్ని మనమే శుభ్రంగా ఉంచుకునేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ రవి కుమార్, మెప్మా ఆర్పీలు సృజన, స్వర్ణలత,ఆర్పీలు, జవాన్లు పాల్గొన్నారు.

**తడి, పొడి చెత్తను వేరుచేయాలి**

నారాయణరావుపేట, ఏప్రిల్ 10 : మండలంలోని గుర్రాలగొంది, మల్యాల గ్రామాల్లోని డంపింగ్ యార్డు, నర్సరీలను గురువారం జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తడి, పొడి చెత్తను వేరు చేసి గ్రామపంచాయతీ వాహన సిబ్బందికి అందజేయాలన్నారు. దీనిపై గ్రామస్తులకు అధికారులు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి అరుణ పాల్గొన్నారు.


గుర్రాలగొందిలో డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న డీపీవో దేవకీదేవి

# దెబ్బ తిన్న పంటల పరిశీలన

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్ 10: మద్దూరు మండలంలోని నర్సాయపల్లిలో వడగండ్లకు నష్టపోయిన పంటలను గురువారం మద్దూరు మండల వ్యవసాయాధికారి బూరెల రామకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు నష్టపోయిన పంటలను పరిశీలించినట్లు తెలిపారు. గ్రామంలో సుమారు 80 ఎకరాల వరి పంటకు నష్టం వాటిల్లినట్లు గుర్తించామన్నారు. పంటనష్టం వివరాలను కలెక్టర్‌కు నివేదించనున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఏఈవోలు రాజు, అఖిల్ ఉన్నారు.


నర్సాయపల్లిలో దెబ్బతిన్న వరిపంటను పరిశీలిస్తున్న ఏవో రామకృష్ణ

# వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

చేర్యాల, ఏప్రిల్ 10: తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్ ఆధ్వర్యంలో ఈనెల 13న సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను గురువారం పట్టణంలో జర్నలిస్టు నాయకులు ఆవిష్కరించారు. తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు మోహన్‌బైరాగి మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్టుల సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీల మేరకు అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, ఇంటి స్థలాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి జర్నలిస్టులను పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో తెలంగాణ కేబుల్ చానెల్ రిపోర్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆనంద్‌రావు, ఉద్యమకారుల జేఏసీ నాయకుడు యాదగిరి, చేర్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు చంద్రారెడ్డి, నాయకులు చంద్రకాంత్ రెడ్డి, ప్రవీణ్, జర్నలిస్టులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న జర్నలిస్టులు

**గజ్వేల్‌లో...**

గజ్వేల్, ఏప్రిల్ 10: హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈ నెల 13న నిర్వహించే జర్నలిస్టుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు బైరాగి మోహన్ కోరారు. గురువారం అంబేద్కర్ చౌరస్తాలో గోడపత్రికను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో కళాకారుల జేఏసీ అధ్యక్షుడు యాదగిరి, జర్నలిస్టులు ఆనంద్‌రావు, చంద్రకాంత్, ప్రవీణ్, రాయపోల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు పుట్ట రాజు తదితరులు పాల్గొన్నారు.


# నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలి

చేర్యాల, ఏప్రిల్ 10: కొద్దిపాటి వర్షానికే పట్టణంలోని అంగడి బజార్ చౌరస్తా చెరువును తలపిస్తుండడంతో గురువారం సీపీఐ నాయకులు నీటిలో నిలబడి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ మాట్లాడుతూ నిత్యం రద్దీగా ఉండే అంగడి బజార్ చౌరస్తా వర్షానికి చెరువును తలపిస్తుండడంతో పరిసర షాపుల నిర్వాహకులతో పాటు అటువైపు ప్రయాణించేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి అంగడి బజార్ చౌరస్తాలో నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని, అదే ప్రదేశంలో ఏర్పడ్డ గుంతలు పూడ్చివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఈరి భూమయ్య, బాలమోహన్, యాదగిరి, జహులమద్దీన్, మమత, ఇస్తారి, కనకవ్వ, రాజవ్వ, మల్లవ్వ, లచ్చవ్వ, ప్రమీణ పాల్గొన్నారు.


నీటిలో నిల్చొని నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐ నాయకులు

# పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దూరం

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), ఏప్రిల్ 10: పరిశుభ్రత పాటిస్తే ఎలాంటి వ్యాధులు దరిచేరవని డీఎల్‌పీవో మల్లికార్జున్, అంగన్‌వాడీ సీడీపీవో ఎల్లయ్య అన్నారు. గురువారం అక్బర్‌పేట-భూంపల్లి మండలం భూంపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు చేతిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యలక్ష్మి పథకంలో గర్భిణులు, మాతృమూర్తులు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ హిమబిందు, అంగన్‌వాడీ సూపర్ వైజర్ భూలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.


మిరుదొడ్డి: భూంపల్లిలో చేతిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న డీఎల్‌పీవో మల్లికార్జున్

**మిరుదొడ్డిలో...**

మిరుదొడ్డి మండలంలోని ఆయా గ్రామాల్లో అంగన్ టీచర్లు పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. చేతి శుభ్రతపై చిన్నారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మిరుదొడ్డి ఎంపీవో జహీరొద్దీన్ అంగన్ వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులను మినహాయించాలి


కరుణాకర్(ఫైల్)

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్10: రేషన్‌కార్డుల సర్వేతో పాటు ఇతర సర్వేల్లో పంచాయతీ కార్యదర్శులను మినహాయించాలని తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చిలుక కరుణాకర్ గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. గ్రామ పంచాయతీల్లో చాలా రోజులుగా నిధులు లేకున్నా ఎటువంటి ఇబ్బందులు లేకుండా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఇంటి పన్నుల వసూలు, పారిశుధ్యం, ఉపాధిహామీ పనులతో పాటు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎల్ఆర్ఎస్ వంటి అనేక కార్యక్రమాలు, పనులను చేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు రేషన్ కార్డుల సర్వే, రెవెన్యూ పనుల నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు.

## చలివేంద్రం ఏర్పాటు

హుస్నాబాద్‌టౌన్, ఏప్రిల్ 10: జనవికాస ఆధ్వర్యంలో గడిపెస్వామి స్మారకార్థం గురువారం స్థానిక కస్తూర్బాకాలనీలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. హుస్నాబాద్ మున్సిపల్ సిబ్బంది గడిపెస్వామి స్మార్థకార్థం ఆయన కుమార్తె రమాదేవి సహకారంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బాలవికాస సంస్థ కోఆర్డినేటర్లు నిర్మల, శ్రీమతి, ఆశ కార్యకర్త భాగ్య, వార్డుకు చెందిన మహిళలు సుజాత, లావణ్య, స్వప్న పాల్గొన్నారు.

## రేణుకా ఎల్లమ్మ దేవాలయ దుకాణాల వేలం

హుస్నాబాద్‌టౌన్, ఏప్రిల్ 10: హుస్నాబాద్ రేణుకా ఎల్లమ్మ జాతరను పురస్కరించుకుని నిర్వహించే దుకాణాల వేలాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేలం పాటను దేవాదాయ,ధర్మదాయశాఖ ఇన్‌స్పెక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పూజాద్రవ్యయములు, టెంకాయలు, చీరలు, బియ్యం తదితర దుకాణాలు, నిర్వహణ తదితర వాటికి వేలం పాట నిర్వహించగా రూ. 12,89,000 ఆదాయం సమకూరింది. ప్రసాదాల విక్రయానికి ఎవరూ రానందును వాయిదా వేసినట్లు ఆలయ ఈవో కిషన్‌రావు తెలిపారు. ఆలయ కమిటీ మాజీ చైర్మన్ పూదరి లక్ష్మీనారాయణ, పూదరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## పౌష్టికాహారం తీసుకోవాలి



గజ్వేల్, ఏప్రిల్ 10: మండలంలోని అహ్మదీపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు గురువారం అవగాహన కల్పించారు. సీడీపీవో సరిత మాట్లాడుతూ గర్భిణులు పౌష్టికాహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని, పుట్టిన బిడ్డకు రెండేండ్లు వచ్చేవరకు మొదటి వెయి రోజులుగా పిలుస్తారన్నారు. ఆ సమయంలో తీసుకోవాల్సిన వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారంపై వివరించారు. కార్యక్రమంలో పోషణ అభియాన్ కోఆర్డినేటర్ కిరణ్, ఆర్‌బీఎస్‌కే మెడికల్ అధికారి తిరుపతిరెడ్డి, డా. ఫాతిమా, అంగన్‌వాడీ టీచర్లు మంజులత, అంబమ్మ, భవానీ పాల్గొన్నారు.

**విద్యార్థినులు చిరుధాన్యాలు తినాలి**

చిన్నకోడూర్, ఏప్రిల్ 10: పోషకాహార లోపం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని, చిరుధాన్యాలు తినాలని సీడీపీవో శారద విద్యార్థినులకు సూచించారు. మండలంలోని ఇబ్రహీంనగర్ మోడల్ పాఠశాలలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సతీశ్ కుమార్, సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి, హెల్త్ సూపర్‌వైజర్ అమరావతి, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి , ఏఎన్ఎం జోత్స్నరాణి, అంగన్‌వాడీ టీచర్లు, వర్కర్లు, ఆశాలు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

కొమురవెల్లి, ఏప్రిల్ 10 : మండలంలోని రసూలాబాద్‌కు చెందిన ఎర్రోళ్ల పోచయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. బాధిత కుటుంబీకులను గురువారం బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్‌రెడ్డి పరామర్శించడంతో పాటు రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వామిగౌడ్, నాయకులు వెంకటేశ్, లింగంపలి మధు, అజయ్ పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం

కొండపాక(కుకునూరుపల్లి), ఏప్రిల్ 10 : సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరమని బీఆర్ఎస్ కొండపాక మండలాధ్యక్షుడు నూనె కుమార్‌యాదవ్ అన్నారు. గురువారం మండలంలోని దుద్దెడకు చెందిన పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు కెమ్మసారం శ్యామ్, గుర్రాల రాజుయాదవ్, ఆరెళ్ల అఖిల్‌గౌడ్, గాధగోని రాకేశ్‌గౌడ్, చిక్కుడు సాయి, బాలుయాదవ్, రాజు పాల్గొన్నారు.

## భాగస్వాములు కావాలి

దుబ్బాక,ఏప్రిల్10: స్వచ్ఛ దుబ్బాక కోసం పట్టణ ప్రజలంతా భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. గురువారం దుబ్బాక మున్సిపల్ పరిధిలో దుబ్బాక-దుంపలపల్లి రోడ్డులోని ఎదుల్లా చెరువు కట్టపై పిచ్చి మొక్కలు, ముళ్లపొదలను మున్సిపల్ సిబ్బంది తొలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్వచ్ఛ దుబ్బాక కోసం ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు. ఇంటి ఆవరణతో పాటు బహిరంగ ప్రదేశాలను శుభ్రంగా ఉంచాలని కోరారు